జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WARANGAL EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967,

వరంగల్ | బుధవారం 26 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 205 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No.

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రవాస ప్రతిపద సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం ...

Published from WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## కనిపించని పొలిటికల్ హడావుడి

### వనమహోత్సవంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ..

వరంగల్ : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ & డిగ్రీ కళాశాల ప్రాంగణంలో వనమహోత్సవం--2026 కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని మంత్రి సురేఖ ప్రారంభించారు. అయితే గత పర్యటనల్లో కనిపించిన పొలిటికల్ హడావుడి ఇందులో కనిపించలేదు. ఇటీవల తన కూతురు సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఈ రోజు మంత్రి సురేఖ పాల్గొనే కార్యక్రమంపై కాంగ్రెస్ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొన్నది.

## సీతారామ ప్రాజెక్ట్ జలాలను బయ్యారం పెద్ద చెరువుకు తరలించాలి



బయ్యారం,,ఆగస్టు 25. ప్రజా జ్యోతి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద ఇల్లందు నియోజకవర్గంలో ప్రతిపాదించిన అదనపు ఆయకట్టు పనులకు తక్షణమే పరిపాలనా ఆమోదం తెలిపి,పనులను వేగవంతం చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలకంటి సీతారాం రెడ్డి కోరారు.ఈ మేరకు మంగళవారం జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బయ్యారం మండల సర్పంచ్‌లతో కలిసి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఉన్నారు.భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు ప్రయోజనం చేకూర్చే సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం అనుమతులు సాధించి, 67.05 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్




నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఆహార సరఫరా అవకాశాల పేరుతో హాస్టల్ యజమానులను మోసం చేస్తున్న అంతర్జిల్లా సైబర్ మోసగాడిని హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ప్రముఖ ఐటీ కంపెనీ ప్రతినిధిగా పరిచయం చేసుకుని, కంపెనీ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసే క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేయగా, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు మోసపూరిత కేసుల్లో అతని ప్రమేయం బయటపడింది. నిందితుడి నేర విధానం నిందితుడు హాస్టల్ బోర్డులపై ఉన్న మొబైల్ నంబర్లను సేకరించి, వివిధ నంబర్ల ద్వారా హాస్టల్ యజమానులను సంప్రదించేవాడు. తాను ప్రముఖ కంపెనీ ఉద్యోగినని లేదా ప్రతినిధినని పరిచయం చేసుకుని, ఆ కంపెనీ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసేందుకు క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించేవాడు.

## సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి..




రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస చర్యలు, అటవీ అనుమతులు, భూబాధితులకు పరిహారం చెల్లింపుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జలసౌధలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమీక్షలో ప్రాజెక్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతులు, పునరావాస చర్యలు, పరిహారం చెల్లింపులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ అనుమతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ..

## చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం..

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..
ఎంపీడీవో క్రాంతి, సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్






# చెట్లను పెంచుదాం- పర్యావరణాన్ని కాపాడుదాం..

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..**

**ఎంపీడీవో క్రాంతి, సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్**





**కేసముద్రం, ఆగస్టు 25(ప్రజాజ్యోతి):** చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదామని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి, సర్పంచ్ దారావత్ యమున సుమన్ నాయక్ అన్నారు. మంగళవారం నాడు దేశముదురు మండలంలోని నారాయణపురం గ్రామంలో వన మహోత్సవం సందర్భంగా స్థానిక సర్పంచ్ తో కలిసి ఎంపీడీవో క్రాంతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, మానవాళికి తీర్చడానికి అతి ముఖ్యమైన వాయువు ఆక్సిజన్ కావాలంటే చెట్లను విరివిగా దాటాలని ప్రస్తుత ఎల్నినో ప్రభావం చేత వర్షాలు కురవడం లేదని వృక్షాలను పెంచడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు పడతాయని రానున్న తరాలకు ఆస్తులతో పాటు అడవులను వృక్షజాతిని అందించాలన్నారు. ప్రతి గ్రామంలో సెప్టెంబర్ మాసం నాటికి 3800 మొక్కలు నాటి వాటి పరిరక్షణకు అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, సర్పంచ్ దారావత్ యమునా సుమన్ నాయక్, ఏపీవో యాకాంబరం, మాజీ సర్పంచ్ ఉకంటి సారంగ రెడ్డి, ఉప సర్పంచ్ గుగులోత్ లచ్చు,వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్, పోగులకొండ అశోక్, పంచాయతీ కార్యదర్శి మంద చంద్రయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్, వివో అధ్యక్షురాలు కొయగూరి అనిత, అంగన్వాడి టీచర్స్ ఎడవెల్లి జ్యోతి,గుగులోత్ సునీత, గ్రామస్తులు ఎడవెల్లి వెంకట్ రెడ్డి, అన్నారపు యాదగిరి, రూపిరెడ్డి అశోక్ రెడ్డి, సుంకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుగులోత్ కిషన్, పోలేపాక మల్లయ్య,సొంటి రెడ్డి పద్మ,ముచ్చసులోచన సుంకిరెడ్డి సుజాత,బొబ్బాల స్వప్న, పోలేపాక ఈశ్వరి, జిపి సిబ్బంది పందుల మధు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**సర్పంచ్ బానోత్ కొండయ్య**



**మరిపెడ,ఆగస్టు25(ప్రజా జ్యోతి)**స్మార్ట్ రేషన్ కార్డులతో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని నేతవాత్ పర్కజాల తండా సర్పంచ్ బానోత్ కొండయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నేతవాత్ పర్కజాల తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బానోత్ కొండయ్య జీపీఓ వెంకటేష్‌తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ కొండయ్య మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులతో పాటు అర్హత మేరకు లభించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.గ్రామ ప్రజలకు ఏమైనా సమస్యలు ఎదురైతే పంచాయతీ దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.నేతవాత్ పర్కజాల తండా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ కొండయ్య తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడంపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ బానోత్ కొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోత్ బాలు,సీఏ మోతీలాల్, అంగన్‌వాడీ టీచర్ బానోత్ కవిత, యూత్ నాయకులు గౌస్,పరమేష్, హుస్సేన్, బిచ్చు,ఆయా బుజ్జి,జీపీ సిబ్బంది సాయిరాం, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కట్టను కాపాడండి.. ఆక్రమణలను అడ్డుకోండి

**మొక్కలు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**సాయినగర్ సర్పంచ్ మ్యాకల వెంకన్న**





**భీమదేవరపల్లి, ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** మండలం లోని సాయినగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గుడి వద్ద చెరువు కట్ట సుందరీకరణకు ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మ్యాకల వెంకన్న కోరారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను తొలగించడంతోపాటు, అర్ధరాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు చెరువు కట్ట వద్ద హద్దురాళ్లను మారుస్తున్నట్లు ఆయన తెలిపారు.మంగళవారం పెద్దమ్మ గుడి వద్ద చెరువు కట్టపై ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమం ముగిసిన కొద్దిసేపటికే నాటిన మొక్కలను తొలగించినట్లు పేర్కొన్నారు . ఈ ఘటనపై సాయినగర్ సర్పంచ్ మ్యాకల వెంకన్న, కొత్తపల్లి సర్పంచ్ శిక ప్రదీప్ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మ్యాకల వెంకన్న మాట్లాడుతూ.. చెరువు కట్టను సుందరీకరించి పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు రెండు గ్రామాల ప్రజలు సహకరిస్తున్నారని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను తొలగించడం బాధ్యతారాహిత్యమని అన్నారు.అదేవిధంగా అర్ధరాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు చెరువు కట్ట వద్ద హద్దురాళ్లను మార్చుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, హద్దురాళ్లు మార్చుతున్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు కట్ట స్థలాన్ని పరిరక్షించడంతోపాటు సుందరీకరణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వెంకన్న విజ్ఞప్తి చేశారు.మొక్కలు తొలగించిన ఘటనపై ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ రాజేష్, ఎస్ఐ రాజులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల ఉపసర్పంచులు బోడ రవి, రవీందర్, శిక సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి




**మరిపెడ,ఆగస్టు25(ప్రజా జ్యోతి):**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సూచించారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని భార్గవి ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై డోర్నకల్ నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ..ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. బీఎల్‌వోలు,బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని అన్నారు.అనామలీస్,నో-మ్యాపింగ్ ఓటర్ల వివరాలను పరిశీలించి సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఆగస్టు నెలలో ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రానున్న గ్రామ, వార్డు సభల్లో ప్రజలకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అంతకుముందు మరిపెడ బస్టాండ్ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలని ఆయన సూచించారు.

# బి.పి. మండల్ కమీషన్ నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాలి.

జనాభా తమాషా ప్రకారం బీసీ లకు రిజర్వేషన్లు అమలుపరచాలి.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందపర్చిన బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలుచేయ్యాలి.

డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్.



**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25** వెనుకబడిన తరగతుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, ఉపాధి రంగాలలో రిజర్వేషన్స్ కోసం ఆయా వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తపించిన, భారతదేశ వెనుకబడిన తరగతుల రెండవ కమీషన్ చైర్మన్ గా బీసీల హక్కులు, వారి అభ్యున్నతి కోసం దేశ వ్యాప్తంగా వారి స్థితిగతులను అధ్యయనం చేసి వారి జీవితాలలో మార్పు కోసం కృషి చేసిన బ్రిందేశ్వర్ ప్రసాద్ పాటేల్ జయంతి సందర్భంగా ఈ రోజు మహబూబాబాద్ పట్టణంలో ఉన్న బాలుర వెనుకబడిన వసతిగృహంలో డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ బీసీల జీవితాలలో మార్పు కోసం బీసీ కమిషన్ చైర్మన్ గా ఉంటూ వారి హక్కుల కోసం బీపీ మండల్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీపీ మండల్ కమీషన్ రిపోర్ట్ ను అమలుచేయాలనీ, బీసీల జనాభా ధమాషా ప్రకారం వారికీ విద్య, వైద్య, ఆర్థిక, సామజిక రంగాలలో రిజర్వేషన్స్ కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా చెప్పిన బీసీ డిక్లరేషన్ నీ అమలుచేయాలనీ వారు డిమాండ్ చేసారు. రానున్న రోజులలో బీసీల హక్కుల కోసం వారి న్యాయమైన డిమాండ్ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చెప్పాడుతామనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ సన్మానం



**మరిపెడ,ఆగస్ట్25(ప్రజాజ్యోతి):** ఇటీవల నూతనంగా నియమితులైన జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గుగులోత్ కిషన్ నాయక్, పంజా కల్పన,గొల్లపల్లి రజినీకాంత్‌లను ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.నూతనంగా నియమితులైన సభ్యులు ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమం,హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల నూతన ప్రవేశాల పోస్టర్ విడుదల

**తొర్రూరు, ఆగస్ట్ 25 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా 110 మంది విద్యార్థులు నమోదు కాగా ఆ నమోదును ప్రదర్శిస్తూ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఉపాధ్యాయులు సరిత,సునిత, సంధ్యారాణి, ప్రవీణ్, శిరీష, యమున, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మరిపెడలో శ్రీ దుర్గా డిజిటల్ హబ్ ప్రారంభం



**మరిపెడ,ఆగస్టు25(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో అక్కినపల్లి వెంకట్ సాయి,సన్నాఫ్ అక్కినపల్లి నరసయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాడిజిటల్ హబ్ ను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హబ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు వివిధ ఆన్‌లైన్, డిజిటల్, ప్రభుత్వ మరియు ఆర్థిక సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్ అవేజ్, జిల్లా నాయకులు ఒంటికము యుగంధర్ రెడ్డి,మరిపెడ మండల అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్,డోర్నకల్ మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్,నరసన్నపేట మండల అధ్యక్షులు సోమిరెడ్డి, దంతాలపల్లి మండల అధ్యక్షులు పొడుపుగంటి హరికృష్ణ,చిన్నగూడూరు మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ సునీత రవీందర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లింల శాంతియుత బైక్ ర్యాలీ

మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా
మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25
మహబూబాబాద్ పట్టణ అహ్లే సున్నతుల్ జమాత్ ఆధ్వర్యంలో

**మహబూబాబాద్ జిల్లా న్యూస్** : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు నేడు బుధవారం (మిలాదున్నబీ) సందర్భంగా ప్రపంచశాంతి కొరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ సంఘం పేర్కొంది. ప్రతి యేడు నిర్వహించినట్లుగానే ఈసారి కూడా శాంతియుత ర్యాలీ చేపట్టనున్నట్లు ఆ సంఘం తెలిపింది. నూర్ మస్జిద్ (మూడు కొట్ల సెంటర్) నుండి ప్రారంభమై ఈద్గా బజారులోని గుల్షన్ ఏ ఖాజా గరీబ్ నవాజ్ మదర్సా వరకు ఈ ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మానవాళికి అందించిన ఉపదేశాలను, ప్రవక్త ప్రవచనాలను అందించేందుకే యొక్క ర్యాలీ ఉద్దేశమని అన్నారు. ప్రపంచశాంతికై మూఢవిశ్వాసాలపై, మూఢ నమ్మకాలపై బహుదైవారాధనపై, అశ్లీల, మహిళలపై చిన్న చూపు, దురహంకార వ్యవస్థ పై, ప్రవక్త చేసిన పోరాటం, త్యాగం వెలకట్టలేనిదని ఆ సంఘం పేర్కొంది. ప్రవక్త మహనీయ తన జీవితంలో జరిగిన ముఖ్య అంశాలపై సభలు సమావేశాలు ఉంటాయని అన్నారు. పట్టణ ముస్లిం సోదరులు, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే ముస్లిం సోదరులు ఈ యొక్క బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతి కార్మికునికి అండగా నిలుస్తాం..

నూతన, అధ్యక్ష కార్యదర్శులు నాగన్న లక్పతి వెల్లడి.
ఐ,ఎన్, టి,యు,సి,మండల అధ్యక్షులుగా నాగన్న, కార్యదర్శిగా లక్పతి నియామకం.





**నెల్లికుదురు, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** ప్రజలకు, ప్రతి కార్మికునికి అండగా నిలుస్తామని ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు ఆకుల నాగన్న, ప్రధాన కార్యదర్శి లక్పతి స్పష్టం చేశారు. మంగళవారం ఐ ఎన్ టియు సి జిల్లా అధ్యక్షులు రామిశెట్టి వీరేందర్,ఈ మేరకు నియామక పత్రం అందజే శారు. ఈ సందర్భం గా నాగన్న లక్పతి మాట్లాడు తూ, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించబడే యూనియన్ కు జాతీయ స్థాయిలో అండదండలు మెండుగా ఉన్నాయన్నారు. గతంలో అధ్యక్ష కార్యదర్శు లుగా కొనసాగిన మళ్లీ రెండవ దఫా తమ నియామకాని సహకరించిన ఎంపీ పోరంకి బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు( ఎంపీ) వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు. హెచ్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు రత్నాపురపు యాకయ్య లకు మేరకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ పదవీకాలంలో సీనియర్ నాయకుల సలహా, సూచనల మేరకు ముందు కు సాగుతు పదవికి న్యాయం చేస్తామన్నారు.

# మోడల్ స్కూల్‌లో ఘనంగా తీజ్ ఉత్సవం..



**నెల్లికుదురు,ఆగస్టు25,(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో మంగళవారం తీజ్ ఉత్సవాన్ని పాఠశాల సాంస్కృతిక కార్యక్రమంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి తీజ్ పండుగ విశిష్టతను ప్రతిబింబించే పాటలు, నృత్యాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు మాట్లాడుతూ, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందిం చడంతోపాటు పరస్పర గౌరవం, ఐక్యతను పెంపొంది స్తాయన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృదం యుగేందర్, నాగమోహన్, నవీన్ కుమార్ సక్రం కుటుంబా రావు, రామ నరసయ్య ఏకాంబరం దేవేందర్ నబి సునీత సహనాజ్,సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తీజ్ ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు వేదికలో 'ఆత్మా' శిక్షణా కార్యక్రమం.

ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి




**డోర్నకల్ ఆగస్టు 25 ప్రజా జ్యోతి:–** మండల పరిధిలోని గొల్లచెర్ల రైతు వేదికలో ఆత్మా పథకం లో భాగంగా ఆర్.పి.ఎల్ ఆధారిత శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మా మరిపెడ డివిజన్ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకూ వర్షపాతం తగ్గిపోతుండటం, భూగర్భ జలాలు క్షీణిస్తున్న నేపథ్యంలో రైతులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ అధికారుల సలహాలను పాటించాలని సూచించారు. సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలంలో మంగళవారం నుంచి డిజిటల్ పంటల నమోదు డి సి ఎస్ కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. వాలంటీర్లు అన్ని రెవెన్యూ గ్రామాల్లోని ప్రతి వ్యవసాయ క్షేత్రానికి చేరుకుని, పంటల ఫోటోలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని, ఈ ప్రక్రియకు రైతులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ నెలాఖరులోగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 'ఎఫ్.ఎఫ్.ఎస్' యాప్ ప్రారంభం కానుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ కార్యాలయ టెక్నికల్ ఏఓ శ్రీదేవి, కస్నా తండా సర్పంచ్ శంకర్ నాయక్, ఆత్మా కమిటీ సభ్యులు వెంకట రెడ్డి, అనంత రెడ్డి, డోర్నకల్ వెటర్నరీ డాక్టర్ నాగేశ్వర్ రావు, ఏఈఓలు అవినాష్, పవన్, అనూషలతో పాటు వివిధ గ్రామాల పెద్దలు, అభ్యుదయ వివిధ గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలి

మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న



**కేసముద్రం, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)**:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని సందర్బంగా మంగళవారం నాడు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న పాల్గొని మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వన మహోత్సవం సందర్భంగా పచ్చదనం పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కను నాటడం మాత్రమే కాదని,అది పెరిగే వరకు సంరక్షించడం మన బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ టీ. శ్రీనివాస రావు,వార్డ్ కౌన్సిలర్స్ తరాల వీరేష్ యాదవ్,పాయిరాల శరత్ యాదవ్,రావుల వినయ్ దూడపాక కృష్ణ,బానోత్ అరుణ కుమారి,మేకల శారద అధికారులు, మున్సిపాలిటీ సిబ్బందులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వన మహోత్సవం.

వన్యప్రాణులకు నీటి వసతి.



బయ్యారం,,ఆగస్టు 25. ప్రజా జ్యోతి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని మొట్ల తిమ్మాపురం ఇస్ట్ బీట్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు,గ్రామస్తులతో కలిసి నీటి గుంటలు,చెక్ డ్యాములు నిర్మించే కార్యక్రమం మొదలు పెట్టారు.ఈ సందర్భంగా బయ్యారం రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ వన మహోత్సవం సాధారణ కార్యక్రమం కాదని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,పచ్చని ప్రకృతి,ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించాలనే గొప్ప సంకల్పానికి ప్రతీక అని అన్నారు.చెట్లు మనకు ఆక్సిజన్,నీడను అందించడంతో పాటు వర్షాలను ఆకర్షించడంలో, భూగర్భ జలాలను కాపాడడంలో,నేల కోతను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.పక్షులు, జంతువులకు చెట్లు ఆవాసాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు.అందుకే చెట్టు ఉంటేనే జీవితం అడవి ఉంటేనే భవిష్యత్తు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బిట్ అధికారులు,బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గణిత బోధనలో ఆధునిక పద్ధతులు అవలంబించాలి



**మరిపెడ,ఆగస్టు25(ప్రజాజ్యోతి):** జెడ్పీహెచ్ఎస్ మరిపెడలో గణిత స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని మంగళవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విధుల్లో తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం నిర్వహించిన బేస్‌లైన్ పరీక్ష ఫలితాలను సమీక్షించి, విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు గణిత ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందించారు.ఈసమావేశంలో రిసోర్స్ పర్సన్లు యాకయ్య, వరకుమార్‌లు గణిత బోధనలో అనుసరించాల్సిన వివిధ బోధనా వ్యూహాలు,ఐసీటీ టూల్స్ వినియోగం, నిర్దేశిత లెర్నింగ్ అవుట్‌కమ్స్ సాధించేలా చేపట్టాల్సిన చర్యలను వివరించారు.అలాగే ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్, ఇన్‌స్పైర్ మానక్,మ్యాథ్స్ క్లబ్,ఖాన్ అకాడమీ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు సమస్యా పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఆధునిక బోధనా పద్ధతులు,సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.ఈకార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ,రిసోర్స్ పర్సన్ బయగాని రామ్మోహన్‌తో పాటు నరసింహులపేట, చిన్నగూడూరు, మరిపెడ మండలాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చు
గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్



**పెద్దవంగర, ఆగస్టు 25: ప్రజాజ్యోతి** పెద్దవంగర గ్రామంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పెద్ద వృక్షాలుగా పెంచాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఏవో స్వామి, పంచాయతీ సెక్రటరీ వెంకన్న, టీఏ సురేష్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు రెండు జతల బట్టల పంపిణీ




**మరిపెడ,ఆగస్టు25(ప్రజా జ్యోతి)**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నేతవాత్ పర్కజాల తండా గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు రెండు జతల బట్టలను పంపిణీ చేశారు. అంగన్‌వాడి టీచర్ బానోత్ కవిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బానోత్ కొండయ్య ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు బట్టలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ కొండయ్య మాట్లాడుతూ.. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోత్ బాలు, సీఏ మోతీలాల్, యూత్ నాయకులు గౌస్, పరమేష్,హుస్సేన్,బిచ్చు, ఆయా బుజ్జి,జీపీ సిబ్బంది సాయిరాం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బీజేపీ శ్రేణులు..



**కేసముద్రంఆగస్టు 25 (ప్రజాజ్యోతి ):**తెలంగాణలో విద్యార్థులు ఎదుర్కొంటున్న న్యాయమైన, దీర్ఘకాలిక సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడాన్ని, ఆయన అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని బీజేపీ కేసముద్రం మండల శాఖ తీవ్రంగా ఖండించింది. విద్యార్థుల హక్కుల సాధన కోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు మద్దతుగా, రెండవ రోజున స్థానిక నాయకత్వం ఒక వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. బీజేపీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. విద్యార్థుల అపరిష్కృత సమస్యలపై కళ్లు మూసుకున్న ఈ మొండి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చూడాలని ఆ మహనీయుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఉప్పునూతల రమేష్ విలేకరులతో మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నో సమస్యలపై ఎన్ని రకాలుగా ప్రజాస్వామ్యయుతంగా నిరసనలు తెలిపినప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.
ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల శాఖ తరపున సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, ముదిరెడ్డి మురళీధర్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, శీలం శ్రీనివాస్, బానోత్ సంపత్, బానోత్ యాకూబ్, ఎలుబోయిన కరుణాకర్, చిత్తూజు చక్రధర్, కొండ్రెడ్డి వీరారెడ్డి, వల్లందాస్ నగేష్, వేల్పుల ఐలయ్య, తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# సీతారామ ప్రాజెక్ట్ జలాలను బయ్యారం పెద్ద చెరువుకు తరలించాలి.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఇల్లందు ఎమ్మెల్యే.



**బయ్యారం,,ఆగస్టు 25. ప్రజా జ్యోతి** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద ఇల్లందు నియోజకవర్గంలో ప్రతిపాదించిన అదనపు ఆయకట్టు పనులకు తక్షణమే పరిపాలనా ఆమోదం తెలిపి,పనులను వేగవంతం చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలకంటి సీతారాం రెడ్డి కోరారు.ఈ మేరకు మంగళవారం జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బయ్యారం మండల సర్పంచ్‌లతో కలిసి కలసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఉన్నారు.భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు ప్రయోజనం చేకూర్చే సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం అనుమతులు సాధించి, 67.05 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.సీతారామ ప్రాజెక్ట్ కింద ప్రతిపాదించిన 1.13 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టులో సుమారు 58 వేల ఎకరాలు ఇల్లందు నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ అదనపు ఆయకట్టుకు నీటిని అందించేందుకు ఇల్లందు మండలంలోని లలితాపురం చెరువు వద్ద డెలివరీ సిస్టెర్న్ ఏర్పాటు చేసి, గ్రావిటీ ద్వారా బయ్యారం పెద్ద చెరువుకు నీటిని తరలించి,అక్కడి నుంచి తులారం ప్రాజెక్టుకు లిఫ్ట్ చేయవచ్చని ఎమ్మెల్యే సూచించారు. బయ్యారం పెద్ద చెరువు సామర్థ్యాన్ని పెంచి తులారం ప్రాజెక్టుకు నీటిని తరలిస్తే ఖరీఫ్,రబీ రెండు సీజన్లలో సాగునీరు అందించడంతో పాటు, వేగంగా అభివృద్ధి చెందుతున్న మహబూబాబాద్ పట్టణ తాగునీటి అవసరాలను కూడా తీర్చే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే మంత్రులకు కోరారు.పాలేరు లింక్ కెనాల్ పనులతో పాటు ఇల్లందు నియోజకవర్గంలోని అదనపు ఆయకట్టు పనులకు తక్షణమే పరిపాలనా ఆమోదం మంజూరు చేసి,పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య మంత్రులను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భూక్యా ప్రవీణ్ నాయక్,లింగ నాయక్,ఇతర గ్రామపంచాయతీల మహిళా సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.

# వనంతోనే మనం.. మనతోనే వనం..

## ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి.

### ప్రిన్సిపాల్ కె. వీరస్వామి.



**నెల్లికుదురు,ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):** వనంతోనే మనం మనతోనే మనం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో భాగస్వాము కావాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామి పిలుపు నిచ్చారు.మంగళవారం పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురుఎన్ ఎస్ ఎస్ యూనిట్-×, యూనిట్-11,ఆధ్వర్యంలో నిర్వహించిన వనమ హోత్సవంలో భాగంగా కళాశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ కె. వీరస్వామి హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయ ని, మొక్కలు మనకు ఆక్సిజన్‌ను అందించడంతో పాటు వాతావరణ కాలుష్యా న్ని తగ్గించడంలో, భూగర్భ జలాలను పరిరక్షించడంలో, జీవవైవిధ్యాన్ని కాపాడటం లో ఎంతో ఉపయోగప డతాయని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, అడవుల నరికివేత వంటి సమస్య లను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన సూచించారు. మొక్కను నాటడం మాత్రమే కాదు, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా మన బాధ్యతని పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మర్సకట్ల అనిల్ కుమార్, పెద్దూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహి స్తున్నా మన్నారు. విద్యార్థులు మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని, తమ ఇళ్ల వద్ద, కళాశాల పరిసరాల్లో, గ్రామాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం శ్రీనివాస్, కవిరాజ్, రామ్మూర్తి, బాబు, మహేందర్, యాకన్న అధ్యాపకేతర బృందం గౌరీ శంకర్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కార్తీక్, రాజేష్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రామ నర్సమ్మకు ఘన నివాళులు.

## తొర్రూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**.నెల్లికుదురు, ఆగస్టు 25,(ప్రజాజ్యోతి):** నలసాని రామ నర్సమ్మకు తొర్రూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన నల్సాని రామ నర్సమ్మ ప్రముఖ అడ్వకేట్ నల్లసాని ప్రభాకర్రెడ్డి,దయాకర్రెడ్డి మాతృమూర్తి. వృద్ధాప్యంలో మరణించగా 10వ రోజు కార్యక్రమంలో రామ నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో తొర్రూరు బారు అసోసియేషన్ సభ్యులు బండపల్లి వెంకన్న,వల్లపు మహేష్, కల్వకొలను ప్రవీణ్ రాజ్ రావుల రఘురాం రెడ్డి భానుతులాలు లింగాల శ్రీనివాస్ తౌనకూరి సైదులు మైనపాక అశోక్, గణపురం రామకృష్ణ మాడగాని నాగరాజు బుర్ర కుమారస్వా మి మంగళంపల్లి యాకేందర్ శ్రీధర్ చక్రధర్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.






## ఇండోర్ క్రీడా మైదానాలు ఏర్పాటు చెయ్యాలని మంత్రికి వినతి.



**బయ్యారం,,ఆగస్టు 25. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కోటి రూపాయలు అంచనా వ్యయంతో ఇండోర్ బ్యాడ్మింటన్,ఇండోర్ కబడ్డీ సింతటిక్ కోర్టులను ఏర్పాటు చేయాలని క్రీడలు,యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట గ్రామపంచాయతీలో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణానికి రూ.60 లక్షలు,ఇండోర్ కబడ్డీ కోర్టు నిర్మాణానికి రూ.40 లక్షలు,మొత్తం కోటి రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన భూమిని స్థానిక గ్రామ ప్రజలు ప్రజా ప్రయోజనం కోసం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువత,క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ,క్రీడా అవకాశాలు అందించేందుకు ఈ ఇండోర్ క్రీడా మైదానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్థాయిలలో క్రీడలను అభివృద్ధి చేసుకోవడానికి కొత్తపేటలో ప్రతిపాదించిన ఇండోర్ బ్యాడ్మింటన్,కబడ్డీ కోర్టులకు కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు సర్పంచ్ తెలిపారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## లింగాల బిక్షం కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం సర్పంచ్. శాంతి కిషన్ నాయక్.

### ఉప సర్పంచ్ ఉమా రంజిత్.



**బయ్యారం,,ఆగస్టు 25. ప్రజా జ్యోతి.** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్రాయి బజారులోని రైతు లింగాల బిక్షం కొద్దిరోజులు క్రితం బయ్యారం బోనాల జాతర సమయంలో తీవ్ర అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకొన్న బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తల్లి,భార్య పిల్లలతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి,మనోధైర్యం కల్పించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. , లింగాల బిక్షం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,, మాజీ ఎంపీపీ గూగులోత్ నాయక్ కిషన్ నాయక్ ,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,కిసాన్ జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,బయ్యారం మాజీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,తాటి జనార్ధన్, ఏనుగుల రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రదర్శన.

### తహసీల్దార్ నాగరాజు.



**బయ్యారం,,ఆగస్టు 25. ప్రజా జ్యోతి** బయ్యారం మండల వ్యాప్తంగా ఈ నెల 27న అన్ని గ్రామ సభలలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ప్రదర్శించడం జరుగుతుందని తహసీల్దార్ నాగరాజు తెలిపారు.అనామలిస్,నాన్ మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నోటీసులో ఇచ్చిన తేది ప్రకారం సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీ నుండి హియరింగ్ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంపై మండలంలోని రాజకీయ పార్టీల, ప్రతినిధులతో, బిఎల్ఓలతో సమావేశం నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్వోలు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# రాయపర్తి లో ఘనంగా బీపీ మండల్ 108వ జయంతి వేడుకలు

**బిపి మండల్ ఆశయాలు సాధించడమే ఆయనకు నిజమైన నివాళి.**

**బిసి హక్కుల సాధన సమితి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు**



**రాయపర్తి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలకు సకల రంగాలలో వాటా సాధించినప్పుడే బీపీ మండల్ ఆశయం నెరవేరుతుందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రములో బిసి హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షుడు గజవెల్లి ప్రసాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లా ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బిపి మండల్ 108వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు, ప్రసాద్,ఎల్లాగౌడ్ లు మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి చెందిన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 1979 జనవరి 1న ఏర్పాటు చేసిన రెండవ బిసి కమీషన్ కు ఛైర్మన్ గా వ్యవహరించి 1980 డిసెంబర్ 31న తన నివేదికను ప్రభుత్వానికి అందించిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నివేదికను పట్టించుకోలేదన్నారు.అప్పటి వరకు కేవలం 5శాతం మాత్రమే బిసి లకు రిజర్వేషన్లు అందుతుండగా అగ్రకులాల ఆందోళనల మధ్య 1990లో విపి సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసుల ఆధారంగా 27శాతం రిజర్వేషన్లు ఖరారు చేశారన్నారు. ఇందిరా సాహ్ని కేసులో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత1992 నుంచి మాత్రమే రిజర్వేషన్లు అమలు అవుతున్నాయన్నారు.మండల్ కమీషన్ సిఫారసులను అమలు చేసినందుకు నాటి అగ్రకుల పార్టీలు విపి సింగ్ ప్రభుత్వాన్ని పడగొట్టాయన్నారు.నేటికీ ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ, ఉద్యోగాలు రిజర్వేషన్లు దక్కకుండా అగ్రకుల పార్టీలు కుట్రలు చేస్తున్నారన్నారు. బిజెపి పార్టీ లోపాయికారీగా అనిల్ మిశ్రాకు మద్దతు ఇస్తూ అనిల్ మిశ్రా మొదలు పెట్టిన యాంటీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని తెరపైకి తెస్తుందన్నారు.ఇప్పటికైనా అన్ని అగ్రకుల పార్టీల వెనుక ఉన్న బీసీలంతా ఏకమై అన్ని రంగాల్లో బిసిల వాటా సాధించడానికి బిసి హక్కుల సాధన సమితి నిర్మించే బలమైన ఉద్యమంలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగపురి రాంబాబు సలహాదారు ఎనగందుల శ్యాంసుందర్ మండల కోశాధికారి పాము మనోహర్ ఉపాధ్యక్షులు సదా శ్రీనివాస్ దేశబోయిన ఉపేందర్ వీరబ్రహ్మం కృష్ణ శ్రీను పట్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి..

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస చర్యలు, అటవీ అనుమతులు, భూబాధితులకు పరిహారం చెల్లింపుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జలసౌధలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమీక్షలో ప్రాజెక్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతులు, పునరావాస చర్యలు, పరిహారం చెల్లింపులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ అనుమతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

ఆర్థిక శాఖ నుంచి కలెక్టర్ల పీడీ ఖాతాలకు జమ అయిన నిధులు, భూబాధితులు, అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే చెల్లించిన పరిహారం వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పీడీ ఖాతాల్లో నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పరిహారం చెల్లింపులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను గుర్తించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి భూబాధితుడికి పరిహారం సకాలంలో అందేలా స్పష్టమైన గడువుతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, అటవీ అనుమతుల విషయంలో శాఖల మధ్య సమన్వయం పెంచి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి హనుమకొండ జిల్లాలో 647 ఎకరాల భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన అవార్డుల ప్రక్రియ కూడా కొనసాగుతోందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, గౌరవెల్లి ప్రాజెక్టు డీఈ చైతన్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**నర్సంపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** నర్సంపేట.తొలి బహుజన యోధుడు,గోల్కొండ కోటపై జెండా ఎగర వేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణం లోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహం కమిటీ అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ 15వేల మంది బహుజన సైన్యంతో నాటి పాలకులపై ఎదురొడ్డి గోల్కొండ ఖిలాను ఏలిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకే దక్కిందని పేర్కొన్నారు.విగ్రహం కమిటీ ప్రధాన కార్యదర్శి,గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయస్ఫూర్తితో గౌడుల అభివృద్ధికి కృషి చేస్టా మని తెలిపారు.గౌడ సామాజిక వర్గం ఆర్థిక స్వావలంబన,సామా జిక అభ్యున్నతి,సముచిత రాజకీయ ప్రాధాన్యం కోసం ఐక్యంగా కృషి చేస్తామని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో విగ్ర హం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, మాచర్లఐలుమల్లు గౌడ్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు,కమిటీ సభ్యులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కొయ్యేడి కొమురయ్య గౌడ్, గిరాగాని చంద్రమౌళి గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్,నాతి సదానందం గౌడ్,గిరాగాని కిరణ్ గౌడ్, మొలగాని సురేష్ గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,మద్దెల రవి గౌడ్,నాగేలి ప్రమోద్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్,చుక్క కనుకయ్య గౌడ్,తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్,గండు స్వామి గౌడ్,మోకు దెబ్బ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకటే శ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్య దర్శి మాచర్ల దేవేందర్ గౌడ్, దుడ్డే కుమారస్వామి గౌడ్, పోశాల సతీష్ గౌడ్,మచ్చిక రాజు గౌడ్,సోల్తి సాంబయ్య గౌడ్,సోల్తి సునీల్ గౌడ్,సొల్తి మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలి**

**పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి**

**ఆత్మకూరు / దామెర, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. దామెర మండలం తక్కళ్లపహాడ్, ఆత్మకూరు గూడెప్పాడు గ్రామాల్లో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని కోరారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. సకాలంలో వర్షాలు కురవకపోవడానికి తగినంత వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు. వృక్షాలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర కీలకమని మంత్రి అన్నారు. చెట్లను నరకకుండా కాపాడాలని, మొక్కలను నాటి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దే వరకు సంరక్షించాలని సూచించారు. ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని సూచించారు.



# ఓదెల బిక్షపతికి నివాళులు అర్పించిన జర్నలిస్టులు..



**పరకాల, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** పరకాల చట్టం దినపత్రిక రిపోర్టర్ ఓదెల శివకుమార్ తండ్రి పరమపదించడంతో జర్నలిస్ట్ లు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులను కలిసి, తండ్రి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తండ్రిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని జర్నలిస్ట్ మిత్రులు సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సుమంత్, చంద్రమౌళి, రాజు, వేణు, రాజకుమార్, రవీందర్ జీ, నాగేంద్ర, రవికుమార్, విజయ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# గందె సత్యానందంను పరామర్శించిన నాగూర్ల వెంకటేశ్వర్లు..



**పరకాల, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** పరకాల పట్టణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు తండ్రి గందె సత్యానందం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద హైటెక్ సిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను సంప్రదించి గందె సత్యానందం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య చికిత్సపై వివరాలు తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. గందె సత్యానందం త్వరగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నాగూర్ల వెంకటేశ్వర్లు తెలిపారు.

# జత్రం తండాలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

**సర్పంచ్ స్వప్న విజయ**



**రాయపర్తి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జత్తురం తండాలో మంగళవారం నూతన గ్రామపంచాయతీ భవనం ముందు వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ్, సర్పంచ్ రవి నాయక్, కార్యదర్శి శైలజ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. మొక్కలు నాటకానే సరిపోదని వాటిని సంరక్షించినప్పుడే అవి భావితరాలకు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. పర్యావరణ కాలుష్యం ఏర్పడితేనే వర్షాలు పడవని వర్షాలు సమృద్ధిగా కొరియాలంటే పచ్చదనం వెల్లి విరిసెల ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి నాయక్, కార్యదర్శి శైలజ,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఎస్ఎఫ్ఐ వినతి..



**పరకాల ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)** పరకాల పట్టణంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు నిర్మించాలని, కళాశాల ప్రధాన గేటు వద్ద అటెండర్‌ను నియమించాలని కోరారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు పరకాల పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, మండల అధ్యక్షుడు కోగిల సాయి తేజ, మండల ఉపాధ్యక్షుడు కొమ్ముల రాహుల్, శివ, భరత్, సన్నీ, మహేష్, సందీప్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు -- నరేంద్ర మోదీ ప్రభుత్వ ఘనత

**కేంద్ర ప్రభుత్వ కృషితో జిల్లాలో తొలి సిబిఎస్ఈ పాఠశాల ఏర్పాటు**

**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**



**ములుగు,ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మంగళవారం సందర్శించారు.ఈ విద్యా సంవత్సరం నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాల ఏర్పాటును పరిశీలించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ.. వెనుకబడిన ములుగు జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు కావడం గర్వకారణమని, జిల్లాలో కేంద్ర విద్యా విధానంతో నడిచే తొలి సిబిఎస్ఈ పాఠశాల అందుబాటులోకి రావడం శుభపరిణామమని అన్నారు .కేంద్రీయ విద్యాలయం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన, జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు అందుబాటు లోకి వస్తాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 1,300 కేంద్రీయ విద్యాలయాలు ఉన్నప్పటికీ, అదనంగా 54 కేంద్రీయ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా తెలంగాణ రాష్ట్రానికి మంజూరైన నాలుగు కేంద్రీయ విద్యాలయాల్లో ములుగు కూడా ఉండటం విశేషమని అన్నారు.ములుగు జిల్లాకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ములుగు జిల్లా ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ కృతజ్ఞతలు తెలియ జేస్తోందని పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు గతంలో పలు మార్లు పార్లమెంట్‌లో అంశాన్ని ప్రస్తావించడంతో పాటు,సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేస్తూ అనేక వినతిపత్రాలు సమర్పించిన మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్ కృషి కూడా అభినందనీయ మని బలరాం తెలిపారు. 2023లోనే కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు లేఖ పంపి,ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన కృషి చేశారని గుర్తుచేశారు.కేంద్రీయ విద్యాలయాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో,కేంద్ర విద్యా విధానానికి అనుగుణంగా పనిచేసే సంస్థలని,అలాంటి సంస్థను వ్యక్తిగత రాజకీయ ఘనత గా చెప్పుకోవడం సరికాదని బలరాం అన్నారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం, కేంద్ర మంత్రిత్వ శాఖల సమన్వయం,సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు చేసిన కృషి ఉందని తెలిపారు.ములుగు జిల్లాకు ఇప్పటికే సమ్మక్క - సారక్క గిరిజన విశ్వవిద్యా లయం మంజూరు కావడం, తాజాగా కేంద్రీయ విద్యా లయం ఏర్పాటు కావడం ద్వారా జిల్లాలో విద్యారంగా నికి మరింత ప్రాధాన్యత లభించిందని అన్నారు. మారుమూల,గిరిజన ప్రాంతంగా ఉన్న ములుగు జిల్లాలో విద్యార్థులకు జాతీయ స్థాయి విద్యా అవకాశాలు అందుబాటు లోకి రావడం అభివృద్ధికి శుభసూచకమని తెలిపారు.

ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూక్య జవహర్‌లాల్ మాట్లాడుతూ ములుగు జిల్లాకు కేంద్రీయ విద్యాలయం రావడం విద్యార్థులకు ఎంతో ఉప యోగకరమని,విద్యా రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాల మరింత అభివృద్ధి చెంది జిల్లాలోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్య అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి,జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు,బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు మాదరి శ్రీకాంత్,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కొర్ర సుమలత,గంగిశెట్టి రాజ్ కుమార్,అజ్మీర రతన్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

**ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్**



**మహాముత్తారం,ఆగస్టు 25. ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "విరివిగా చెట్లను నాటడం -- ప్రతి వర్షపు నీటిని సేకరించడం" అనే నినాదంతో మంగళవారం పెగడపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాదని,పర్యావరణాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యతను గుర్తు చేసే కార్యక్రమమని అన్నారు.అడవులు, చెట్లు పెరిగితే వర్షపాతం సమతుల్యంగా ఉండటంతో పాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుంది.ప్రతి ఒక్కరూ తమ ఇంటి మరియు పరిసరాల్లో,గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి,నాటిన మొక్కలు చెట్లుగా ఎదిగే వరకు బాధ్యతగా కాపాడాలి.అలాగే ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని,పాఠశాల విద్యార్థులు, యువత, ప్రజలు వన సంరక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి, బొర్లగూడెం, కనకనూరు ,రెడ్డిపల్లి, యత్నారం,నిమ్మగూడెం,సింగంపల్లి గ్రామాలకు సంబంధించిన సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొని విస్తృతంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రణామ్ డే కేర్ సెంటర్ లో వయోవృద్ధులకు జనరల్ హెల్త్ క్యాంప్



**ములుగు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే సహదేవ రావు ఆదేశాల మేరకు,జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత సూచనలతో ములుగు జిల్లా కేంద్రంలోని ప్రణామ్ డే కేర్ సెంటర్ లో వయోవృద్ధులకు జనరల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంపుకు జిల్లా ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్య బృందం డాక్టర్ శివాజీ ఎండి జనరల్ ఫిజీషియన్,డాక్టర్ శ్రీకర్ ఎంబిబిఎస్,గుర్రపు సాయి చందు నర్సింగ్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్ ఎన్. సురేష్ హాజరై డే కేర్ సెంటర్ లోని వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వయోవృద్ధు లకు బీపీ,షుగర్ పరీక్షలు, జనరల్ హెల్త్ చెకప్ నిర్వహించి,రక్త నమూనా లను సేకరించి ల్యాబ్ కు పంపించారు.పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ శివాజీ మాట్లాడుతూ..వయోవృద్ధులు క్రమం తప్పకుండా బీపీ, షుగర్ చెక్ చేసుకోవాలని, చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని,పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలని సూచించారు. వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.అనంతరం ప్రణామ్ డే కేర్ సూపరింటెండెంట్ చుంచు రమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, వారి ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి హెల్త్ క్యాంపులను ప్రతినెల నిర్వహిస్తున్నామని తెలిపారు. వయోవృద్ధులు ఒంటరిగా ఉన్నామనే భావన లేకుండా ఆత్మీయ వాతావరణంలో ఆనందంగా గడిపేలా సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.ఈ క్యాంపులో సుమారు 40 మంది వయో వృద్ధులు హెల్త్ చెకప్ చేపించుకున్నారు.క్యాంపు నిర్వహణకు డాక్టర్లను వారి సిబ్బందిని పంపించిన జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ కు,హెల్త్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్లకు,వైద్య సిబ్బందికి సూపరింటెండెంట్ చుంచు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సహాయకులు నాగేంద్రగణేష్,ఆస్పత్రి సిబ్బంది పూర్ణచందర్,రవి తేజ,అభిజ్ఞ,శిరీష డే కేర్ సెంటర్ సిబ్బంది అన్విత, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**జలవనరుల హద్దులను క్షేత్రస్థాయిలో పక్కాగా గుర్తించాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లాలోని చిత్తడి నేలల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, జల వనరుల హద్దులను క్షేత్ర స్థాయిలో పక్కాగా గుర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా చిత్తడి నేలల కమిటీ చైర్మన్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి చిత్తడి నేలల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చిత్తడి నేలల గుర్తింపు,సర్వే,హద్దుల నిర్ధారణ,తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..చిత్తడి నేలలు,జలవనరుల పరి రక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు జిల్లా లోని జలవనరులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి,వాటి విస్తీర్ణం,హద్దులకు సంబంధించిన వివరాలను పక్కాగా నమోదుచేయాలని సూచించారు.సర్వే,హద్దుల నిర్ధారణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సమగ్ర నివేదికను రాష్ట్ర చిత్తడి నేలల ప్రాధికార సంస్థకు పంపించాలని ఆదేశించారు.జలవనరుల పరిశీలనలో నీటిపారుదల, అటవీ,రెవెన్యూ శాఖలు ప్రధాన బాధ్యత వహించాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్,పుర పాలక,కాలుష్య నియంత్రణ మండలి,వ్యవసాయ, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లోపించకుండా క్షేత్రస్థాయి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి జలవనరును స్వయంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వికాస్ మీనా,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,ఆర్డీఓ కృష్ణవేణి,మున్సిపల్ కమిషనర్ సంపత్,డిపిఓ వెంకయ్య,డిఏఓ సురేష్ కుమార్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, డిఆర్డీఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మొక్కలు నాటుదాం భావి తరాలకు బాటలు వేద్దాం**

**కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా మొక్కలు నాటుదాం**

**గ్రామ సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి**



**రాయపర్తి ఆగస్ట్ 25 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలని గాయపర్తి గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి, డి ఎల్ పి ఓ వేదవతి. ఎంపీడీవో పాక శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఆమె రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించానప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు ప్రాణవాయువును అందిస్తాయన్నారు. ప్రకృతినీ కాపాడాలని కోరారు. వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు చెప్తారని అన్నారు. వృక్షాలను పెంచి పోషించినప్పుడే అవి రక్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వేదవతి, మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో పాక శ్రీనివాస్, ఈ ఓ పి ఆర్ డి కూచన ప్రకాష్, ఏ పీ ఓ కుమార్, హెచ్ఎం కృష్ణమూర్తి, సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాకూబ్ నాయక్,కారోబార్.రామచంద్రయ్య ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనారోగ్యంతో బాధపడుతున్న పెండ్లి వెంకన్న ,యాకయ్య తల్లికి ఆర్థిక సహాయం

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెండ్లి వెంకన్న, యాకయ్య తల్లి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఇంటివద్ద పరామర్శించి, ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ స్థానిక నాయకులు అయిన పుల్ల ఎల్లగౌడ్, దేశబోయిన ఉపేందర్, వీరమనేని సత్యనారాయణ రావు, బోగెల్లి సంపత్ రావు, ఏనబోతుల దేవేందర్, కొత్త నాగిరెడ్డి, కర్ర ప్రవీణ్ రెడ్డి, చౌద దేవేందర్, గుంటుక నాగరాజు, అడ్లూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని 'షాపూర్' కోసం..మొక్కలు నాటిన సర్పంచ్ రమ-రవి యాదవ్



**సంగెం,ఆగస్టు25(ప్రజాజ్యోతి):** మండలంలోని షాపూర్ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తుత్తూరు రమ రవి యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున అత్యంత ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుత్తూరు రమ-రవి యాదవ్ ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ... పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని వృక్షాలుగా మార్చే వరకు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించడమే వన మహోత్సవం ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలన్నా, ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలన్నా చెట్లే ప్రధాన ఆధారం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, స్థానిక యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కకూ నీరు పోసి, రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులు తీర్మానించారు.

# ఆశాలపెల్లిలో సందడి..

**కోడిపెల్లి శ్రీనివాసరావు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న టీ.పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ తీగేల రాజేష్ గౌడ్**



**సంగెం,ఆగస్టు25(ప్రజాజ్యోతి):**ఆలిండియా తీగల రవీందర్ గౌడ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోడిపెల్లి శ్రీనివాసరావు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ మహోత్సవం ఆశాలపెల్లి గ్రామంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ టీ.పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ తీగల రాజేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన శ్రీనివాసరావు దంపతులను, వారి కుటుంబ సభ్యులను ఆయన శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తీగల రాజేష్ గౌడ్ మాట్లాడుతూ... శ్రీనివాసరావు నూతన గృహం సదా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో వారి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యాసంస్థలు, దేవాలయాల సమీపంలోని బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలి.

ఏ.ఐ.ఎస్.ఎఫ్.

జిల్లా ఎస్పీ కి ఏఐఎస్ఎఫ్ ఫిర్యాదు.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,** ఆగస్టు 25. భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్టి గర్ల్స్ కళాశాల హాస్టల్, ఆశ్రమ పాఠశాల, సాయిబాబా టెంపుల్, శివాలయం టెంపుల్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నడుస్తున్న బెల్టు షాపులను వెంటనే తొలగించాలని జిల్లా ఎస్పీ సంకీర్తకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు మాట్లాడుతూ విద్యాసంస్థలు, దేవాలయాల వద్ద సుమారు పది బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, మహిళలు మరియు దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలిగించే విధంగా మద్యం విక్రయాలు జరగడం సరికాదన్నారు. విద్యాసంస్థలు, బాలికల హాస్టళ్ల సమీపంలో ఉన్న బెల్ట్ షాపులను జిల్లా ఎస్పీ, సంబంధిత అధికారులు వెంటనే తొలగించి, అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భద్రత కోసం చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పంగ మహేందర్, బొల్లం తిరుపతి, రాజుల శివ, ఉల్లేరావు బన్నీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి.

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 25.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,ఐపీఎస్ మరియు భూపాలపల్లి డీఎఫ్ఓ కిష్ట గౌడ్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు.రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా 16.03 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.06 కోట్ల మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా పచ్చదనం పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్ కుమార్, ఎం టి ఓ అర్ఐ పూర్ణచందర్, స్పెషల్ పార్టీ ఆర్ఐ కాశీరాం, అటవీశాఖ అధికారులు మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

పి హెచ్ సి. వైద్యాధికారి డాక్టర్ మౌనిక

విలాసాగర్ లో ఉచిత వైద్య శిబిరం




**కాటారం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విలాసాగర్ గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఇళ్లలో పాత సామగ్రి, పాత టైర్లు, కొబ్బరి బోండాలు వంటి వాటిని నిల్వ ఉంచరాదని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమల నివారణకు దోమతెరలు, జాలీలు వినియోగించాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తలు లేదా ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని, అవసరమైన అన్ని రక్త పరీక్షలు కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించి, పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందికొండ రాజయ్య, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సుమన్, మహిళా హెల్త్ అసిస్టెంట్ రజిని, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్.. ముగ్గురికి షోకాజ్

**భీమదేవరపల్లి ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** 'ప్రజా జ్యోతి'లో మంగళవారం ప్రచురితమైన 'సర్కార్ జీతం.. సొంత సమయపాలన' కథనానికి అధికారులు స్పందించారు. విధుల్లో సమయపాలన పాటించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల తీరుపై వచ్చిన కథనాన్ని ఎంపీఓ నాగరాజు సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మేరకు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపీఓ తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. 'ప్రజా జ్యోతి' కథనంపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులైన వారు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి




**కాటారం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ కోసం ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన వారు వెంటనే ఈ నెల 31 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో బాబు ఒక ప్రకటనలో కోరారు. అర్హత ఉన్నప్పటికీ వివిధ కారణాలతో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు తమకు సంబంధించిన వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసు కునే వారు ఆలస్యం చేయకుండా సంబంధిత గ్రామపం చాయతీ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు సమర్పించాలని ఎంపీడీవో తెలిపారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



**కాటారం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** మహాముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మడిపల్లి సమ్మయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా ఆయన కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, కాటారం మండల ఓబీసీ అధ్యక్షుడు కొట్టె ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస్, పసుల మొగిలి, తోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొబ్బలపాడు మోడల్ స్కూల్ విద్యార్థులకు షూస్ పంపిణి




**మహాముత్తారం,ఆగష్టు 25. ప్రజాజ్యోతి** మండలంలోని దొబ్బలపాడు మోడల్ స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు షూస్ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ బుక్స్, ఉచిత యూనిఫామ్స్ అందిస్తుందని తెలిపారు.అదేవిధంగా ఇప్పుడు ఉచితంగా షూస్ కూడా అందిస్తుందని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో బాగా రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భూక్యా రవి మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆదివారంపేటలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం




**కాటారం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** మండలంలోని ఆదివారంపేట గ్రామపంచాయతీ పరిధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, సర్పంచ్ రంజిత్, ఫారెస్ట్ రేంజర్ స్వాతిలు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్‌పర్సన్ పంతకాని తిరుమల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. కురిసే ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, నాయకులు కుంభం రమేష్ రెడ్డి, కుమ్మరి అశోక్, సుజాత, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అటవీశాఖ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# తక్కళ్లపహాడ్ అభివృద్ధికి సీసీ రోడ్లు, డ్రైనేజీ మంజూరు చేయాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి గ్రామ సర్పంచ్ దాడి వసంత--రమేష్ వినతి



**దామెర, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** దామెర మండలం తక్కళ్లపహాడ్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ దాడి వసంత--రమేష్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. మంగళవారం వన మహోత్సవ కార్యక్రమం ప్రారంబానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు సర్పంచ్ వినతి పత్రం అందించారు. గ్రామంలోని పలు కాలనీలు, ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి చేరడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలోని పలు అంతర్గత వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా గ్రామంలోని పాఠశాల, ప్రధాన కూడళ్లకు వెళ్లే మార్గాల్లో కూడా రోడ్ల అభివృద్ధి చేపట్టాలని కోరారు. ప్రస్తుతం ఉన్న మట్టి, గుంతల రోడ్ల కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో ప్రతిపాదించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వసంత--రమేష్ ఎమ్మెల్యేను కోరారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించి తక్కళ్లపహాడ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి

కొత్తూరు గ్రామంలొ ఘనంగా వనమహోత్సవము

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్



**రాయపర్తి ఆగస్టు 25, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాయపర్తి మండల ఎంపీడీవో పాక శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కొత్తూరు-రోల్లకల్లు రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలొ సర్పంచ్ స్వప్న సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క చొప్పున నాటవలసిన బాధ్యత ఉందని గ్రామంలో మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని తప్పనిసరిగా మొక్కలను నాటి వాటిని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దేశ ప్రగతికి చెట్లు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ యువకులు విద్యార్థులు మహిళలు అందరూవిధిగా మొక్కలు నాటే విధంగా చైతన్యం కల్పించాలని కోరారు. ఒక మొక్క నాటుదాం పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం మన ఊరు పచ్చదనం మన భవిష్యత్తుకు మార్గదర్శి ఇట్టి కార్యక్రమంలో రాయపర్తి మండల ఏపీఓ కుమార్ రాయపర్తి మండల ఈసీ ప్రవీణ్ టి ఎ యకాంతం కొత్తూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి ఆస్మా గ్రామ ఉపసర్పంచ్ చిప్ప శ్రీనివాస్ 2వ వార్డు సభ్యులు తాటికాయల నాగరాణి భాస్కర్ 3వ వార్డు సభ్యులు మహంకాళి, రమ ఎల్లయ్య,4వ వార్డు సభ్యులు భీముని రమేష్,7వ వార్డు సభ్యులు భీమని అపర్ణ కృష్ణ8వ వార్డు సభ్యులు నేలవెల్లి సుబ్బారావు గ్రామపంచాయతీ కారోబార్ కందికట్ల సురేష్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కందికట్ల సృజన అంగన్వాడి టీచర్స్ ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బస్‌షెల్టర్‌కు చర్యలు



**భీమదేవరపల్లి ఆగస్టు 25 ప్రజా జ్యోతి :** మండలం లోని గట్లనర్సింగాపూర్ బస్‌స్టేజీ వద్ద శిథిలావస్థకు చేరిన బస్‌షెల్టర్ స్థానంలో ఆధునిక బస్‌షెల్టర్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ భానుప్రసాద్ మంగళవారం బస్‌స్టాండ్‌ను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్ చేసిన అభ్యర్థనపై మంత్రి స్పందించి త్వరితగతిన నూతన బస్‌షెల్టర్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఆర్టీసీ అధికారులు స్థలాన్ని పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన వివరాలను సేకరించారు. ఆర్టీసీ ఈఈ శ్రీకాంత్, ఏఈ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొన్నాల మురళి, వార్డు సభ్యులు బొల్లంపల్లి షెడ్రెక్, కాసనగొట్టు సాయిరాం, బొల్లంపల్లి సుశాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పచ్చని గ్రామం.. పసిడి భవిష్యత్తు: మొక్కలు నాటి సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ సందేశం



**చెన్నారావుపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** ప్రతి ఊరిని పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వానమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పాపయ్యపేట గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ద్వారా ఇంటింటికీ అందజేసిన ప్రతి మొక్కనూ నాటడమే కాకుండా, అది మహావృక్షంగా మారే వరకు సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. చెట్లను కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తు తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడమేనని గుర్తుచేశారు.?ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కత్తెరపెల్లి రాజు,మరపల వీరాస్వామి, టేకుల స్వామి, బండి రమేష్, మొర్రి కట్టయ్య, మొగిలి కేశవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కన్నం తిరుపతి, గ్రామస్తులు మొర్రి మల్లయ్య, లింగాల రామ్మూర్తి, మరాఠి మల్లయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరిత హారానికి తోడైన ప్రజా చైతన్యం

జోజిపేట నారాయణ తండాలో ఊపందుకున్న వనమహోత్సవం
మొక్కలు నాటిన అధికారులు, ప్రజాప్రతినిధులు
భావితరాలకు పచ్చని కానుక ఇవ్వాలని పిలుపు



**చెన్నారావుపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** మొక్కల పెంపకంతోనే కాలుష్య రహిత సమాజం సాధ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ నాయక్, ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ పిలుపునిచ్చారు.?మంగళవారం మండల పరిధిలోని జోజిపేట నారాయణ తండా గ్రామంలో వారి ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని పలు ప్రభుత్వ ప్రాంగణాలు, రహదారులకు ఇరువైపులా అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు దత్తత తీసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కానుకగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వీఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురం గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**చెన్నారావుపేట ఆగస్టు 25( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రషీద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉప సర్పంచ్ గోపతి అవంతి, పంచాయతీ కార్యదర్శి అనిత, జిపిఓ రవీందర్, హాజరై అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ బాబు, తాళపెల్లి స్వామి, ఓరుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం

జంగాలపల్లి గ్రామ సర్పంచ్ ముడతనపల్లి మోహన్




**ములుగు ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి )** మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం అని జంగాలపల్లి గ్రామ సర్పంచ్ ముడతనపల్లి మోహన్ అన్నారు. ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే ఉద్దేశంతో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చింతల కిషోర్--మానస వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, మెడికల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# ఘనంగా వన మహోత్సవం





**వెంకటాపురం,ఆగస్ట్ 25 (ప్రజాజ్యోతి):** చెట్లను నాటడం వల్ల కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను కాపాడడం వనమహోత్సవ ప్రధాన లక్ష్యం.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో అటవీశాఖ ఆధ్వర్యంలో అమలు చేయబడుతున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లోని పల్లె ప్రకృతి వనాల వద్ద ప్రభుత్వ అధికారులు,సర్పంచ్ లు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అధికారులు,సర్పంచ్ లు మాట్లాడుతూ..మొక్కలు నాటడం వల్ల పర్యావరణం,పచ్చదనం పెంపొందించి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని,అలాగే వాయు కాలుష్యాన్ని తగ్గించి వర్షపాతాన్ని పెంపొందించవచ్చని అన్నారు.భూమిపై హరితహారాన్ని పెంచి భూసారాన్ని కాపాడడంతోపాటు జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని,ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగపేట ఎంపిపిఎస్ పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం..

మొక్కలు నాటిన అధికారులు, విద్యార్థులు



మంగపేట, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):మంగపేట మండల కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాల ప్రాంగణంలో మంగపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లాయక్ హుస్సేన్, అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్, మంగపేట ఎస్.ఐ టీవీఆర్ సూరి, ఎంపీడీఓ భద్రు నాయక్, మండల విద్యాశాఖ అధికారిణి పోడెం మేనక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ములుకాల వెంకట స్వామి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ.. మొక్కలను కేవలం నాటడమే కాకుండా, వాటిని చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లు లేనిదే మానవ మనుగడ సాధ్యం కాదని గుర్తుచేస్తూ, భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా "మరిన్ని చెట్లను నాటండి – ప్రతీ వర్షపు చుక్కను సంరక్షించండి" అనే నినాదాన్ని ఇస్తూ, అడవులను రక్షించడం మరియు వర్షపు నీటిని భద్రపరచడం సమాజంలో ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అధికారులు పిలుపునిచ్చారు.

# వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**బచ్చన్నపేట ఆగస్టు 25( ప్రజా జ్యోతి )** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహించిన వనమోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన వాతావరణాన్ని ఆరోగ్యకరమైన జీవనాన్ని భావితరాలకు అందించాలని తెలిపారు ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ కోరారు గ్రామ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా కొన్నే గ్రామంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ భాగ్యరాజు, పిఏ భానుచందర్, ఏపీవో కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరెంటు షాక్‌తో మహారాష్ట్రకు చెందిన కార్మికుడు మృతి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 25**, మండల కేంద్రంలోనిగ్యాస్ గోదాం సమీపంలో విద్యుత్ తీగలు లాగే పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహారాష్ట్రకు చెందిన ఓ కార్మికుడు మృతి చెందినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర, చంద్రాపూర్ జిల్లా, గోందు పిప్రి మండలం, నందవర్ధన్ గ్రామానికి చెందిన తాత్మేశ్వర్ పత్రోజీ (మృతుడు), అతని సోదరుడు సచిన్ పత్రోజీ మరికొంత మందితో కలిసి గత ఎనిమిది సంవత్సరాలుగా తిప్పారపు ప్రశాంత్ (ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, మొగుళ్ళపల్లి) వద్ద విద్యుత్ మరమ్మతులకు గాను పని లో చేరారు. పనిలో భాగంగా మంగళవారం ఉదయం స్థానికగ్యాస్ గోదాం సమీపాన విద్యుత్ స్తంభంపై ఎక్కి వైరు కట్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు ఆ వైరు పక్కనే ఉన్న రన్నింగ్ విద్యుత్ లైన్‌కు తగిలింది. దీంతో తీవ్రమైన కరెంటు షాక్ తగలడంతో తాత్మేశ్వర్ స్తంభంపై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన తోటి కార్మికులు వెంటనే ఆటోలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ?మృతుని సోదరుడు సచిన్ పత్రోజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసుల ప్రత్యేక చర్యలు



**కాటారం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని గారేపల్లి ప్రధాన చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా, రాకపోకలకు అంతరాయం లేకుండా ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేశారు. చౌరస్తా పరిసరాల్లో రోడ్లపై అడ్డంగా నిలిపే వాహనాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. రద్దీ సమయాల్లో వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాన రహదారిపై వాహనాలను ఇష్టానుసారంగా నిలిపి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని పోలీసులు సూచిస్తున్నారు. వ్యాపారులు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని, రహదారులను ఆక్రమించకుండా వాహనాలను నిర్ణీత ప్రాంతాల్లోనే నిలిపి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని ఎస్సై శ్రీనివాస్ కోరారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# హెచ్‌ఐవీపై అపోహలు వీడాలి

హెచ్ఐవీ, ఎస్‌టీఐ, టీబీ వ్యాధులపై కేజీబీవీ విద్యార్థినులకు అవగాహన



**భీమదేవరపల్లి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం వైఆర్జీ కేర్ ఎల్‌డబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎస్‌టీఐ, టీబీ వ్యాధులపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పి.జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఆర్జీ కేర్ ప్రతినిధి కె.లలిత విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ఐవీపై అపోహలు వీడి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని లలిత సూచించారు. సురక్షితం కాని లైంగిక సంబంధాలు, క్రిమిరహితం కాని సూదులు, సిరంజిల వినియోగం, పరీక్షించని రక్తం ఎక్కించడం, హెచ్ఐవీ ఉన్న తల్లి నుంచి బిడ్డకు వ్యాధి సంక్రమించే అవకాశాలపై వివరించారు. ప్రతి ఆరు నెలలకోసారి సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవీ, ఎస్‌టీఐ, టీబీ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని, పరీక్షల వివరాలను గోప్యంగా ఉంచుతారని తెలిపారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిపట్ల వివక్ష చూపరాదని, వారిని సమాజానికి దూరం చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. వ్యాధులకు సంబంధించిన సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీ నంబర్ 1097కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నీట్--పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి






**వరంగల్ కలెక్టరేట్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**ఆగస్టు 30న నిర్వహించ నున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతం గా, పారదర్శకంగా నిర్వ హించేందుకు పటిష్ట ఏర్పా ట్లు చేయాలని రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలె క్టర్లను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్యా రాణి పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట బిట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 132 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేంద్రంలో తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యు త్, పారిశుద్ధ్యం తదితర సదుపాయాలు కల్పించి, నిబంధనల మేరకు ఏర్పా ట్లు పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని సీఎస్ సూచించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, తాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాల ని కలెక్టర్లను ఆదేశించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

# నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్

**రూ.36.99 లక్షల మోసాలు వెలుగులోకి -- 23 కేసులు, 6 సైబర్ ఫిర్యాదుల్లో నిందితుడి ప్రమేయం గుర్తింపు --**

**వరంగల్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఆహార సరఫరా అవకాశాల పేరుతో హాస్టల్ యజమానులను మోసం చేస్తున్న అంతర్‌జిల్లా సైబర్ మోసగాడిని హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ప్రముఖ ఐటీ కంపెనీ ప్రతినిధిగా పరిచయం చేసుకుని, కంపెనీ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసే క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేయగా, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు మోసపూరిత కేసుల్లో అతని ప్రమేయం బయటపడింది. నిందితుడి నేర విధానం

నిందితుడు హాస్టల్ బోర్డులపై ఉన్న మొబైల్ నంబర్లను సేకరించి, వివిధ నంబర్ల ద్వారా హాస్టల్ యజమానులను సంప్రదించేవాడు. తాను ప్రముఖ కంపెనీ ఉద్యోగినని లేదా ప్రతినిధినని పరిచయం చేసుకుని, ఆ కంపెనీ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసేందుకు క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించేవాడు. అనంతరం అగ్రిమెంట్ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజులు, క్యాటరింగ్ సామగ్రి కొనుగోలు, ఇతర ఖర్చుల పేరుతో బాధితుల నుంచి డబ్బులు బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకునేవాడు. డబ్బులు అందుకున్న తర్వాత మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం లేదా నంబర్ మార్చడం ద్వారా బాధితులకు అందుబాటులో లేకుండా పోయేవాడు. కొన్ని సందర్భాల్లో ఇతరుల యుపిఐ ఖాతాలను ఉపయోగించి, అవి కంపెనీ సిబ్బందికి సంబంధించిన ఖాతాలని తప్పుడు సమాచారం ఇచ్చి డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. వసూలు చేసిన డబ్బులో కొంత మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగించడంతో పాటు, కొంత మొత్తాన్ని ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లో కోల్పోయినట్లు పోలీసులు గుర్తించారు. పలు జిల్లాల్లో కేసులు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 10 కేసుల్లో నిందితుడి ప్రమేయం గుర్తించబడింది. అదేవిధంగా ఖమ్మం, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల్లో మరో 7 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటివరకు నమోదైన కేసుల్లో మొత్తం రూ.33,33,950/- నష్టం జరిగినట్లు గుర్తించగా, రూ.12,40,657/- మొత్తాన్ని హోల్డ్ చేశారు. అదనంగా కేసులు నమోదు కాకుండా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో నమోదైన మరో 6 ఫిర్యాదుల్లో రూ.3,65,050/- నష్టం జరిగినట్లు గుర్తించారు. వాటిలో రూ.68,430/- హోల్డ్ చేయబడింది.

అన్ని కేసులు, సైబర్ ఫిర్యాదులను కలిపి ఇప్పటివరకు మొత్తం రూ.36,99,000/- నష్టం జరిగినట్లు గుర్తించగా, రూ.13,09,087/- మొత్తాన్ని హోల్డ్ చేయడంలో పోలీసులు సఫలమయ్యారు.

నిందితుడి వివరాలు

మహమ్మద్ షబ్బీర్ ఏ కిరణ్ కుమార్ ఏ శ్రీకాంత్ రెడ్డి ఏ నర్సింహారెడ్డి సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన ఇతను ప్రస్తుతం హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ రామ్‌రెడ్డి నగర్‌లో నివసిస్తున్నాడు. దర్యాప్తు బృందం




కేసును హన్మకొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా దర్యాప్తు చేశారు. ప్రజలకు పోలీసుల సూచనలు

క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఉద్యోగ అవకాశాలు లేదా వ్యాపార అవకాశాల పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. కంపెనీ పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే, సంబంధిత కంపెనీ అధికారిక ఫోన్ నంబర్లు లేదా అధికారిక వనరుల ద్వారా స్వతంత్రంగా వివరాలను నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలి. అగ్రిమెంట్, రిజిస్ట్రేషన్, అడ్వాన్స్, సామగ్రి కొనుగోలు వంటి పేర్లతో తెలియని వ్యక్తులు సూచించిన బ్యాంకు ఖాతాలకు డబ్బులు బదిలీ చేయకూడదు. పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేసి, సంబంధిత లావాదేవీల వివరాలు, మొబైల్ నంబర్లు, సందేశాలు, చెల్లింపు రసీదులు తదితర ఆధారాలను భద్రపరచుకోవాలి.

## స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి: మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ నాయక్



**చెన్నారావుపేట ఆగస్టు 25( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చెన్నారావుపేట మండల కేంద్రంలో తహసీల్దార్ మహమ్మద్ అబిద్ అలీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతన స్మార్ట్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి నేతృత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకట సాయి శివానంద్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్, సొసైటీ చైర్మన్ భూక్యా గోపాల్ నాయక్ హాజరై లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలందరికీ సన్నబియ్యంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను డిజిటల్ రూపంలో అత్యంత పారదర్శకంగా, సులభంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హత ఉండి కార్డులు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కార్డులు మంజూరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకానిలో కోతుల బెడదను నివారించాలి



**కాటారం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** మండలంలోని చింతకాని గ్రామంలో తీవ్రంగా మారిన కోతుల బెడదను వెంటనే నివారించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో సమావేశమైన నాయకులు పలు సమస్యలపై చర్చించారు. గ్రామంలో కొంతకాలంగా కోతుల సంచారం పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చేతిలో కర్ర లేకుండా బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, ఇప్పటికే కోతుల దాడుల్లో పలువురు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కోతుల బెడదను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే గ్రామంలో పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టి సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చకినాల ప్రశాంత్, కాటారపు రాజమౌళి, చంద శ్రీనివాస్, ఆత్కూరి బాలరాజు, చకినాల రాజయ్య, జంజర్ల తిరుపతి, సంగటి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాపరెడ్డి



**నర్సంపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు న్యాయంగా దక్కాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమం కొనసాగుతోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్సార్ తీసుకొచ్చారని పదేపదే గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు,అదే పథకం అమలులో నిర్లక్ష్యం జరుగుతున్నా మౌనం వహించడం దారుణమని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను ప్రభుత్వం వెంటనే విడనాడాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఫీజు బకాయి -- బీజేపీ లడాయి పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రెండవ రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వం దిగివచ్చే వరకు బీజేపీ శ్రేణులుఐక్యంగాపోరాడుతాయని తెలిపారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని డా..గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం

మొక్క నాటి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బాషబోయిన పోషాలు యాదవ్




**వెంకటాపూర్ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బాషబోయిన పోషాలు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మొక్క నాటి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొక్కలు నాటి ప్రకృతిని కాపాడేదిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కాలుష్య జీవితంలో మొక్కలు నాటి ఆక్సిజన్ ను సమాజానికి అందించే విధంగా అందరూ కృషి చేయాలని సూచించారు. మొక్కలు నాటడం వలన ఎల్లారెడ్డిపల్లి గ్రామాన్ని సస్య శ్యామలంగా మార్చేవిధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి,వెంకటాపూర్ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పులి నర్సయ్య, రామప్ప ట్రస్ట్ బోర్డు చైర్మన్ మిల్కూరి ఐలయ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మేకల రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి రవి, బొచ్చు సమ్మయ్య,బోయిని సుధాకర్,గ్రామస్తులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి

చెల్పూర్ లో ఎంజీఎం విద్యార్థుల అవగాహన ర్యాలీ




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 25** గణపురం మండలంలోని చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ ప్రాథమిక విద్యార్థులు ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు.1 నుంచి 5వ తరగతి విద్యార్థులు పాల్గొన్న ర్యాలీలో ప్లాస్టిక్ కవర్లు, వస్తువుల వినియోగంతో పర్యావరణానికి కలిగే నష్టాలను వివరిస్తూ నినాదాలు చేశారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా కాగితపు కవర్లు, వస్త్ర సంచులను వినియోగించాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. సతీష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కావటి రవీందర్, ఉపసర్పంచ్ మల్హార్‌రావు, కొత్త వెంకన్న, డాక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ మధుకర్, డైరెక్టర్లు శ్రీనివాస్, తిరుపతి, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ములుగులో ప్రెస్ క్లబ్ భవనాన్ని కేటాయించాలని కలెక్టర్ కు వినతి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో పాత్రికేయులకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ కోసం భవనాన్ని కేటాయించాలని ఐజేయు ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ అహ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం పాత్రికేయులు నూతన సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయం (ఐడిఓసి)లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ములుగు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లేకపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు విలేకరుల సమావేశాలు నిర్వహించా లంటే ప్రెస్ క్లబ్ లేక చెట్లను ఆశ్రయించాల్సి వస్తుందని వివరించారు.గట్టమ్మ వద్ద నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభమైన అనంతరం అన్ని జిల్లా శాఖల కార్యాలయాలు నూతన భవనంలోకి మార్చడంతో గతంలో పౌర సంబంధాల శాఖకు కేటాయించిన భవనాన్ని ప్రెస్ క్లబ్ కు ఇవ్వాలని ఆ వినతిపత్రంలో పాత్రికేయులు కోరారు.ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఎండి షఫీ అహ్మద్ తోపాటు సీనియర్ పాత్రికేయుడు గుర్రం శ్రీధర్, జినుకల ప్రభాకర్,జాలిగం శ్రీను,చల్లగురుగుల రాజు, ఆవుల వెంకన్న,కంచర్ల రాజు,పొన్నాల స్వామి, చల్లూరి మహేందర్, ఎలక్ట్రానిక్ మీడియా,వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక



**కాటారం, ఆగస్టు 25, ప్రజా జ్యోతి:** మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని మండలకేంద్రంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా, మండల ఇంచార్జి మడిపల్లి శ్యామ్, బెల్లంపల్లి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా మంథని మహేష్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అధికార ప్రతినిధిగా కనకం రాజేష్, ఉపాధ్యక్షుడిగా రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా అక్కపాక వెంకటేష్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జక్కయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థులకు క్షేత్రస్థాయి శిక్షణ:నిత్య జీవితంలో ఉపయోగపడే నైపుణ్యాలపై ప్రత్యక్ష అవగాహన






**చెన్నారావుపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** పాఠ్యపుస్తకాలలోని సిద్ధాంత పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, నిత్య జీవితంలో ఎదురయ్యే ప్రాక్టికల్ అవసరాలను అర్థం చేసుకున్నప్పుడే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుంది. ఈ ఆలోచనతోనే చెన్నారావుపేట మండల కేంద్రంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్టజ్యోతి మార్గదర్శకత్వంలో 6, 7, 8వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) ప్రోగ్రామ్ మంగళవారం నిర్వహించారు. ఈ పర్యటనలో విద్యార్థులు పలు సాంకేతిక, ఉపాధి రంగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించారు.విద్యార్థులు ముందుగా చెన్నారావుపేటలోని జన్నుతుల రాంరెడ్డి టింబర్ డిపో ను సందర్శించారు. అక్కడ భారీ కలప దిమ్మెలను యంత్రాల (మిషన్లు) సహాయంతో ఎలా కోస్తారు, వివిధ రకాల చెక్కల నాణ్యతను ఎలా గుర్తిస్తారు అనే విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో వాడే దర్వాజాలు, కిటికీలు, వెంటిలేటర్లు మరియు ఫర్నిచర్ కోసం ఏ ఏ సైజుల కలపను ఉపయోగించాలో నిర్వాహకులు ప్రాక్టికల్‌గా కొలతలతో సహా చూపించారు. నిత్య జీవితంలో గృహ నిర్మాణ అవసరాలకు కలప ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల బృందం నర్సంపేట లోని స్థానిక ఒకేషనల్ భద్రకాళి కాలేజ్‌ను సందర్శించింది. సాధారణ విద్యతో పాటు సాంకేతిక విద్య మరియు వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కళాశాల అధ్యాపకులు వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులు స్వయం ఉపాధి సాధించడానికి, సొంతంగా కాళ్లపై నిలబడటానికి ఏ ఏ విభాగాలు అందుబాటులో ఉన్నాయో వివరించి వారిలో సరికొత్త ఆలోచనలను రేకెత్తించారు.మన సంస్కృతిలో భాగమైన సాంప్రదాయ వృత్తులకు గౌరవం ఇస్తూ, కుమ్మరి వృత్తిపై ప్రత్యేక అవగాహన కల్పించారు. కుండల తయారీకి సాధారణ మట్టి సరిపోదని, ప్రత్యేకమైన బంకమట్టిని ఏ విధంగా సేకరించి పాకం పడతాడో వివరించారు. తిరిగే సారెపై (చక్రంపై) మట్టి ముద్దను ఉంచి అందమైన పాత్రలుగా మార్చే విధానాన్ని నిపుణులు ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్టజ్యోతితో పాటు విద్యార్థులు స్వయంగా సారె ముందుకు వచ్చి మట్టిని చేతుల్లోకి తీసుకుని కుండలను తయారు చేసి సరికొత్త అనుభూతిని పొందారు.?చేతివృత్తుల ప్రాముఖ్యతను గుర్తించడం, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడం మరియు వారికి వృత్తుల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపాల్ చిట్టజ్యోతి తెలిపారు. సాంకేతిక విజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ అవగాహన విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పండుగ కనకయ్య ఎన్నిక

**కార్యకర్తలను కలుపుకుని ముందుకు సాగుత**
**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా**



**తరిగొప్పుల, ఆగస్టు 25, ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండలంలోని తరిగొప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పండుగ కనకయ్యను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బేతి జైపాల్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు తెల్లాకుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.

గతంలో కూడా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన పండుగ కనకయ్యకు పార్టీ నాయకత్వం రెండోసారి అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు కనకయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి గ్రామ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన జిల్లా నాయకత్వానికి, మండల అధ్యక్షుడు యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తరిగొప్పుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని, ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు సాగుతానని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పండుగ కనకయ్య ఎన్నిక పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్డీటి ఆధ్వర్యంలో త్రాగునీటి కోసం బోర్లు ఏర్పాటు



**వెంకటాపూర్ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అందుగులమేది గ్రామంలో అదేవిధంగా బూర్గుపేట గ్రామంలో త్రాగునీటి సమస్య నివారణ కోసం ఆర్డీటి ఆధ్వర్యంలో మంగళవారం త్రాగునీటి బోర్లు వేయించడం జరిగింది.గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్య ఉందని సంస్థ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, అందుకు ఆర్డీటి సంస్థ స్పందించి త్రాగునీటి సమస్య నివారణకు రెండు గ్రామాలలో త్రాగునీటి బోర్లు వేయించడం జరిగింది.ప్రజల త్రాగునీటి అవసరం,గ్రామ అభివృద్ధి కోసం బోర్లు వేయడం జరిగిందని ఆర్డీటి ములుగు ఏరియా ఏపీసి సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేద మల్లక్క సారంగం ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీటి సంస్థ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్,కో ఆర్డినేటర్లు ప్రతాప్,ముత్తన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు బీజేపీ లడాయి రెండవ రోజు దీక్షకు సంఘీభావం

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాపరెడ్డి**



**నర్సంపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు న్యాయంగా దక్కాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమం కొనసాగుతోంది.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వైఎస్సార్ తీసుకొచ్చారని పదేపదే గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు,అదే పథకం అమలులో నిర్లక్ష్యం జరుగుతున్నా మౌనం వహించడం దారుణమని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను ప్రభుత్వం వెంటనే విడనాడాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఫీజు బకాయి -- బీజేపీ లడాయి పేరుతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రెండవ రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వం దిగివచ్చే వరకు బీజేపీ శ్రేణులుఐక్యంగాపోరాడుతాయని తెలిపారు.
విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని డా..గోగుల రాణా ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

# మొక్కల పెంపకంతోనే మానవాళికి మనుగడ.

**ఏఎమ్మార్ కంపెనీ హెడ్ ప్రభాకర్ రెడ్డి**




**ప్రజాజ్యోతి ఆగస్టు 25**, మల్హర్ రావు. మొక్కల పెంపకంతోనే మానవాళికి మనుగడ ఉంటుందని తాడిచెర్లలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ హెడ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు.వన మహోత్సవంలో భాగంగా మంగళవారం ఓసిపి బ్లాక్-1లో సిసిఎఫ్ ప్రభాకర్,డిఎఫ్ఓ కృష్ణగౌడ్,ఎఫ్డిఓలు అప్పల కొండ,సందీప్ రెడ్డి,కాటారం డిఎస్పీ సూర్యనారాయణ,గ్రామ సర్పంచ్ బండి స్వామి,ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్,సేఫ్ట్ ఆఫిసర్ సురేష్,ఏఎమ్మార్ అధికారులు,ఉద్యోగులు,కార్మికులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మానవుల మనుగడ కోసం,పచ్చదనం,పరిశుభ్రత వెలిసేలా మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు.

# ఆళ్ళగడ్డ హైవే దగ్గర బస్సు బోల్తా, 10 మందికి గాయాలు

**ఆళ్లగడ్డ :** మంగళవారం ఆళ్లగడ్డ నుండి ప్రొద్దటూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రమాదవశాత్తు ఆళ్లగడ్డ హైవే కింద ఉన్న సర్వీస్ రోడ్డు వద్ద అదుపుతప్పి పక్కకు ఒరిగింది , దీంతో ఒక్కసారిగా బస్సులో ఉన్నవారంతా బయందోళన చెందారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**ఖానాపురం, ఆగస్టు 25(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలనని ఖానాపురం మండలం మంగళ వారి పేట, కోడ్తి మాట్ తండా సర్పంచ్లు గొంది సుజాత నాగేశ్వరరావు, లకావత్ వసంత ప్రవీణ్ అన్నారు. మన మహోత్సవంలో భాగంగా మంగళవారం ప్రధాన రహదారి వెంట మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ మనుగడగకు దోదపడే వృక్షాలను పెంపొందించేందుకు ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూషబోయిన రాజు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గొంది నాగేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి యుగంధర్, వార్డు మెంబర్ గొంది నరసయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ పులిగిల్ల శ్రీశైలం, కారోబారు పోసాని ఐలుమల్లు, రేఖల రాజు , మరియు కూలీలు పాల్గొన్నారు.

# ఎంఎస్పి ఎంఆర్పిఎస్ నూతన మండల కమిటీల ఎన్నిక

**హోళగుంద :** మండల కేంద్రంలో మంగళవారం ఎంఎస్పి ఎంఆర్పిఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా ఎంఎస్పి ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు,హోళగుంద మండల ఇంచార్జ్ ఆస్పరి పెద్ద సంజప్ప హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ దేశంలో ఏ కుల సంఘానికి దక్కని గౌరవాన్ని మాదిగలతో పాటు అణగారిన వర్గాలకు తీసుకువచ్చారని అన్నారు.1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ప్రారంభమైన ఎంఆర్పిఎస్ ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు విస్తరించి సామాజిక న్యాయం కోసం పోరాడుతోందన్నారు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వికలాంగుల సంక్షేమం, ఆరోగ్యశ్రీ,నిరుపేదలకు బియ్యం,ఎస్సీ,ఎస్టీ,బీసీ ఉద్యోగ ప్రమోషన్లు,వివిధ సంక్షేమ పథకాల కోసం జరిగిన పోరాటాల్లో మందకృష్ణ మాదిగ కృషి కీలకమని పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్,మహాత్మా జ్యోతిరావు పూలే,కాన్షీరాం ఆశయాల సాధన కోసం మాదిగలు,ఉపకులాలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**
**గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**





**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు** 25 మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఇంచార్జ్ ఎంపీడీవో జి. శ్రీకాంత్, అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి కుటుంబం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.
అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సూచించారు. వంటగదిలో పరిశుభ్రత పాటించాలని, కూరగాయలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నవీన్, టెక్నికల్ అసిస్టెంట్లు సంపత్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, వార్డు మెంబర్ సౌమ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-14-38, Yadavanagar, Hanmakonda, Warangal District-506001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35559 Ph.No. 9440231967

# రైతన్నకు తప్పని తిప్పలు: అధిక ధరలతో యూరియా దోపిడీ.. సన్నాల బోనస్‌పై వీడని గందరగోళం!

**వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంపై అన్నదాతల ఆగ్రహం**

**అధిక ధరలకు యూరియా అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి: తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు ఆగబోయిన రవి డిమాండ్**



**(ప్రత్యేక ప్రతినిధి)** వ్యవసాయ సీజన్ ఊపందుకుంటున్న వేళ రైతాంగానికి కష్టాలు రెట్టింపయ్యాయి. ఒకవైపు ఎరువుల అధిక ధరలు, కృత్రిమ కొరత వెన్నాడుతుంటే.. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన సన్న వడ్ల బోనస్ నిబంధనలపై స్పష్టత లేక కర్షకులు తీవ్ర అయోమయంలో మునిగిపోయారు. మార్కెట్లో యూరియా, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యాపారులు సిండికేట్‌గా మారి ఇష్టారాజ్యంగా దోపిడీకి పాల్పడుతుండగా, క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎమ్మార్పీని మించి యూరియా దందా: కేంద్రాలు జం ప్రైవేట్ వ్యాపారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 45 కేజీల వేప పూత పూసిన యూరియా (చీవవఎ జశ్లీవస ఖతీమ్ము) బస్తా ధరను ప్రభుత్వం నిర్ణయించింది.

లి ప్రభుత్వ కేంద్రాలు (ఆగ్రోస్, ాూజూ, రైతు సేవా కేంద్రాలు): ప్రభుత్వ అధీనంలోని కేంద్రాల్లో నిబంధనల ప్రకారం బస్తా ?266.50 (వీ్రూ) కే లభిస్తుంది. అయితే, చాలా ప్రాంతాల్లో ఈ కేంద్రాలకు వచ్చే నిల్వలు అరకొరగానే ఉండటంతో వచ్చిన కొద్ది గంటల్లోనే స్టాక్ ఖాళీ అవుతోంది.

లి ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లు: ప్రైవేట్ వ్యాపారులు ఇదే అదనుగా కృత్రిమ కొరత సృష్టించి ఒక్కో యూరియా బస్తాను ?300 నుండి ?380 పైనే అమ్ముతున్నారు. అంతేకాకుండా, యూరియాతో పాటు ఇతర పురుగుమందులు, లిక్విడ్ బాటిళ్లను బలవంతంగా లింక్ చేస్తూ అదనపు భారాన్ని రైతులపై మోపుతున్నారు. కేవలం 7 రకాల సన్నాలకే ?500 బోనస్ -- లిస్ట్ ఇదే:

ప్రభుత్వం మార్కెట్ డిమాండ్ ఆధారంగా నిర్దిష్ట 7 రకాల సన్న వరి సాగు చేసిన వారికే కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు ?500 బోనస్ ఇవ్వనున్నట్లు నిబంధనలు ఖరారు చేసింది:

బీపీటీ-5204 (సాంబ మసూరి)
ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా)
హెచ్ఎంటీ సోనా
జై శ్రీరామ్
కేఎన్ఎం-1638 (కూనారం సన్నలు)
డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి)
కేఎన్ఎం-7715

ప్రచారంలో విఫలమైన అధికారులు -- అయోమయంలో రైతులు!

గతంలో ఉన్న 33 సన్న రకాల నుంచి ప్రభుత్వం కేవలం ఈ 7 రకాలనే ఎంపిక చేసిన విషయం గ్రామాల్లోని చాలామంది రైతులకు చేరలేదు. రైతులు ముందస్తు అవగాహన లేక ఇతర సన్న రకాలను సాగు చేసి, ఇప్పుడు బోనస్ వర్తించదనే వార్తతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

మండల వ్యవసాయ అధికారులు (హీూా), వ్యవసాయ విస్తరణ అధికారులు (ూజూా) గ్రామాల్లో కనీస సదస్సులు నిర్వహించకపోవడం, ఈ-క్రాప్ / పంట నమోదు ప్రాధాన్యతను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది.

అధిక ధరల వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి: తుడుందెబ్బ నేత ఆగబోయిన రవి డిమాండ్

రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మేలా అధికారులు పర్యవేక్షించాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. రైతులను నిలువుదోపిడీ చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ వ్యాపారులపై వ్యవసాయ, విజిలెన్స్ శాఖల అధికారులు వెంటనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి లైసెన్సులు రద్దు చేయాలని ఆయన కోరారు. అలాగే సన్న రకాల బోనస్, పంట నమోదుపై గ్రామాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, అధికారులు నిర్లక్ష్యం వీడి అన్నదాతలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పుల్ల రవీందర్ పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ,అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల ఆర్ బి న్యూస్ ఛానల్ లో పని చేస్తున్న రిపోర్టర్ పుల్లా రవీందర్ ఇంటిపై దాడి చేసి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ ధ్వంసం చేసి కుటుంబ సభ్యులపై దాడి చేసి భయ భ్రాంతులకు గురి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ములుగు,వెంకటాపూర్ మండలాల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ డిమాండ్ చేశారు.పుల్లా రవీందర్ రిపోర్టర్ గా గత 20 సంవత్సరాలుగా పనిచేస్తూ మండలంలో జరుగుతున్న సమస్యలు తెలుసుకుంటూ ఆర్ బి న్యూస్ ఛానల్ ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తున్నాడని,ఇదే క్రమంలో చిట్యాల మండలంలో సిఆర్ పల్లి గ్రామంలో ఇద్దరు రైతుల మధ్య భూమి సమస్యను జరుగుతున్న క్రమంలో అబ్బెంగుల రాజయ్య అనే రైతుకు అన్యాయం జరిగిందని ఎవరికి చెప్పిన పట్టించుకుంటలేరని మండల కేంద్రంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి కొద్ది రోజుల నుండి ధర్నా చేస్తూ నిరసన తెలియ జేస్తుండగా ఆ సమస్యను వార్త కవరేజ్ కోసం వారి చానల్ ద్వారా చూపిస్తున్నారు.మరో రైతు వేణు అనే వ్యక్తి కొంతమంది వ్యక్తులను తీసుకుని వెళ్లి రవీందర్ ఇంట్లో చొరబడి అతనిపై వారి భార్యపై దాడి చేసి ఇంట్లోని వస్తువులన్నీ పగులగొట్టి ఇష్టం వచ్చిన రీతిలో బూతులు తిడుతూ దాడి చేశారు.తీవ్రమైన గాయాలతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ 100 పడకల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలిపారు.రవీందర్ పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ,అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని,నిజాన్ని నిర్భయంగా రాస్తూ నిత్యం ప్రజలతో కలిసిమెలిసి ఉండే జర్నలిస్టులపై దాడిని ప్రజలు ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని కోరారు.

# మెయినాబాద్‌లో రహస్యభేటీ...



**హైదరాబాద్ :** లండన్ పర్యటన ముగించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చారు.శంషాబాద్ విమనాశ్రయంలో ఆయనకు కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. సాయంత్రం రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించబోతున్నారు. ఈ సమావేశంలో రేవంత్ ఏం మాట్లాడబోతున్నారనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. సురేఖ వ్యవహారం, అమెరికా వెళ్లడానికి కేంద్ర విదేశాంగ శాఖ మోకాలడ్డటం వంటి పరిణామాలపై రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడతరనేది ఆసక్తికరంగా మారింది. రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశానికంటే ముందే తెలంగాణ రాజకీయా లలో సంచలన పరిణామాలు చోటు చేసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి.గులాబీ పార్టీకి అనుకూలంగా ఉండే కొన్ని సోషల్ మీడియా గ్రూపులు.. ముఖ్యంగా ఎక్స్ హ్యాండిల్స్ లో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అందులో ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 20 మంది ఎమ్మెల్యేలతో ప్రచారం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత రాజకీయాలు జరుగుతున్నాయ.. ఇవి చర్చనీయాశంగా మారిపోయారని.. మొయినాబాదులోని ఒక వ్యవసాయ క్షేత్రంలో రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో సుమారు 20 మంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశం అయ్యారని ప్రచారంలో ఉంది.ఈ సమావేశంలో ఆ 20 మంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహార శైలి మీద.. ముఖ్యంగా కొంతమంది వ్యక్తులు సాగిస్తున్న ఆధిపత్యం మీద తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసినట్టు ప్రచారం జరుగుతుంది. అవసరమైతే ప్రభుత్వం ఇబ్బందుల్లో పడినప్పటికీ.. తమ ధోరణి మార్చుకునే అవకాశం లేదని వారు చెప్పినట్టు గులాబీ పార్టీ సోషల్ మీడియా గ్రూపులలో ప్రచారం జరుగుతోంది.మొయినాబాద్ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ సమావేశానికి కొంతమంది సీనియర్ మంత్రులు సపోర్ట్ చేసినట్టు తెలుస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి.. ముఖ్యమంత్రి సొంత జిల్లా చెందిన ఒక మంత్రి.. రంగారెడ్డి.. నల్గొండ జిల్లాలకు చెందిన కొంతమంది సీనియర్ ఎమ్మెల్యేలు.. ఉమ్మడి పాలమూరు జిల్లా చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నట్టు గులాబీ పార్టీ సోషల్ మీడియా గ్రూపులలో ప్రచారం జరుగుతుంది ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 64 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఒకవేళ ఆ 20 మంది ఎమ్మెల్యేలు తాటి మీదికి వస్తే.. రాజకీయంగా ప్రభావం చూపించే అవకాశం ఉందని.. కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రి చేస్తారని గులాబీ పార్టీ సోషల్ మీడియా గ్రూపులో సొంత డబ్బా కొట్టుకుంటున్నాయిఇక ఇటీవల రేవంత్ రెడ్డి ఫారిన్ టూర్ కు సంబంధించిన వ్యవహారాలు కూడా ఆసక్తికరంగా మారాయి. ఆయన అమెరికా టూర్ రద్దయింది. గడ్డం నుంచి నేరుగా ఆయన హైదరాబాద్ వచ్చారు. దీనిపై రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. సరే గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వకపోవడంతో ఆయన టూర్లో ఆకస్మికంగా మార్పులు జరిగాయి. అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత పరిణామాలు కూడా దీనికి కారణమని గులాబీ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.కొంతకాలంగా క్యాబినెట్ విస్తరణ కూడా వాయిదా పడుతూ వస్తోంది. మినిస్టర్ పదవులు ఆశిస్తున్న కొంతమంది సీనియర్ లీడర్లు తీవ్రమైన అసంతృప్తిలో ఉన్నారు. మొయినాబాద్ వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న సమావేశం లో నిజం ఎంత.. దీని వెనక గులాబీ పార్టీ సోషల్ మీడియా ఎందుకు ఈ స్థాయిలో ప్రచారం చేస్తోంది.. రాజగోపాల్ రెడ్డి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారా.. అనే విషయాలపై క్లారిటీ రావాలంటే కాస్త సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

# 7 నుంచి అసెంబ్లీ

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల సమయంలో ఈ సమావేశాలు నిర్వహించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తొలి రోజు సమావేశం అనంతరం స్పీకర్ నేతృత్వంలో జరిగే శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ భేటీలో ఉభయ సభలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం పలు కీలక బిల్లులు, విధానపరమైన నిర్ణయాలను సభ ముందు ఉంచే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, ప్రజా సమస్యలు, హామీల అమలు, భూముల వివాదంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్న రిజిస్ట్రేషన్ల చట్టంలోని వివాదాస్పద 22 ఏ నిషేధిత భూముల అంశంపై చర్చ జరుగుతుందా అని ఆసక్తి నెలకొంది. రైతులకు ప్రాజెక్టుల నుంచి సాగునీటిని సకాలంలో విడుదల చేయకపోవడం, కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేసినవి ఆరోపణలేనని నిలదీసేందుకు కేటీఆర్, హరీష్ రావు టీం ప్లాన్ చేయనుంది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, పాలిటెక్నిక్ కాలేజీల సమస్యలు, సభలో నిలదీసేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది.




## బూడిద లక్ష్మి పార్టీవ దేహానికి నివాళులు అర్పించి అంత్యక్రియలు పాల్గొన్న రాపాక ప్రశాంత్



రాయపర్తి ఆగస్టు 23 ప్రజా జ్యోతివరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద లక్ష్మీ అనారోగ్యంతో ఆదివారం మరణించగా వారి పార్థివదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి నీ తెలియజేసినారాపాక ప్రశాంత్. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## హర్ ఘర్ జల్" అంతకము ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి

**నీటి నాణ్యత పరీక్షించి తాగునీరు**

**బద్దం సుగుణమ్మ సర్పంచ్ జగన్నాధపల్లి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాధపల్లి గ్రామంలో నిర్వహించిన హర్ గర్ జల్!ఈ మిషన్ ద్వారా ప్రధానంగా గ్రామీణ కుటుంబాలకు ఫంక్షనల్ హౌస్ హోల్డ్ టాప్ కనెక్షన్ (ఎఫ్ హెచ్ టి సి) ద్వారా అన్ని కుటుంబాలకు నీళ్ళు అందించడం ఈ పథకం లక్ష్యం అండ్ అనీ గ్రామ సర్పంచ్ తెలిపారు. సందర్భంగా శనివారం ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ రాజేందర్ మాట్లాడుతూ హర్ ఘర్ జల్ ప్రధాన లక్ష్యాలు వివ రించాడు. ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయి కనెక్షన్ సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు, నిరంతర/ క్రమబద్ధమైన నీటి సరఫరా, నీటి వనరుల సంరక్షణ గ్రామస్థాయిలో నీటి నాణ్యత పరీక్ష, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం నిర్వహిస్తున్నామని...త్రాగు నీళ్లలో 150బి 300వరకు ఖనిజ లవనాలు ఉండాలి అనీ అధిక కనిజలవనాలు 450, 600 ఉన్న బోర్ వాటర్ కంటే మిషన్ భగీరథ నీళ్లలో సరిపడా ఆరోగ్యంగా ఉండే కనిజ లావనాలు ఉంటాయని తెలిపారు. మహుబుభాబాద్, వాటర్ గ్రిడ్ నుండి జగన్నాధపల్లి లాస్ట్ గ్రామంగా ఉన్నందున కొంచం తక్కువ వాటర్ ఫ్లో వస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్, నీటి నాణ్యత పరీక్ష అధికారులు, గ్రామస్తులు, మహిళలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన సినిమా పాటల సి డి విడుదల చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి ఆగస్టు 23 ప్రజా జ్యోతి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం డైరెక్టర్ నవ నీత్ కుమార్ రూపొందించిన నూతన పాటను ఘనంగా విడుదల చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నవనీత్ కుమార్, హీరో పవన్, రచయిత సాయి కుమార్ ,బలభద్ర రూపొందించిన ఏడిపిస్థివే చిట్టి ప్రేమను చంపి అనే పాటను హైదరాబాద్ లోని వారి నివాసంలో విడుదల చేయటం జరిగింది.ఈ సందర్భంగా వారు ఈ పాటను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ పాటను చాలా అద్భుతం గా రూపొంచించారు అని ఈ పాట ను ప్రేక్షకులు తప్పకుండ చూసి ఆదరించాలని వారు కోరారు.

## ప్రజా విశ్వాసమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు పునాది..

**క్షేత్రస్థాయిలో పోలీసింగ్ బలోపేతమే లక్ష్యం:**

**ఎస్పీ డా. శబరీష్,**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని కిట్‌లను, రికార్డులను, వివిధ గదులను, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. రిసెప్షన్‌ను సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు, స్టేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు.స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందితో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి విధి నిర్వహణ, ఎదురవుతున్న డ్యూటీ సంబంధిత సమస్యలు, వ్యక్తిగత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనతో స్వేచ్ఛగా పంచుకోవచ్చని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిబ్బందికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ